**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.06-2018.**

# <u>రోడ్డు ప్రమాదం కేసులో ఆటో డ్రైవర్‌కు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపుం పోలీస్‌స్టేషన్‌లో 2018 సంవత్సరంలో నమోదైన **క్రైం.నెం.207/2018 సెక్షన్ 337 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విజయవాడ, అజిత్ సింగ్ నగర్‌కు చెందిన గుండిమెడ శ్రీనివాస రావు(52)కు ది.20.06.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడికి రూ.500/-ల జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.01.05.2018వ తేది రాత్రి 8.30 గంటల సమయంలో ఘంటసాల సమీపంలో, బి.ఆర్.టి.ఎస్ రోడ్డు, ఫుడ్‌జంక్షన్, సిగ్నల్ పాయింట్ దగ్గర వాయిపల్లి ఆంజనేయులు(46) నడుచుకుంటూ వెళ్ళుతుండగా వెనుక వైపునుండి ఎపి16టిహెచ్0770 నెంబర్ గల ఆటో నడుపుతున్న గుండిమెడ శ్రీనివాసరావు తన ఆటోను అతి వేగంగా, అజాగ్రత్తగా ఆటోను నడిపి గ్రుద్దగా క్రిందపడి తలకు రక్తపు గాయం కాగా, చుట్టుప్రక్కల వారి సహకారంతో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సత్యన్నారాయణపురం హెచ్.సి-258 శ్రీ చిన్న డేవిడ్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడిగా ఉన్న గుండిమెడ శ్రీనివాస రావు(52) ది.20.06.2018న కోర్టులో నేరం ఒప్పుకున్నందున, 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి ఎన్.సరస్వతి గారు నిందితుడికి రూ.500/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---